



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :50 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ 22 శనివారం నవంబర్ 2025


# గృహనిర్మాణ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష

**రానున్న మూడేళ్లలో 17 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యం**

**ప్రతి మూడు నెలలకోసారి సామూహిక గృహప్రవేశాల నిర్వహణ**

**వచ్చే ఉగాది నాటికి 5 లక్షల ఇళ్లను సిద్ధం చేయాలని చంద్రబాబు ఆదేశం**

**ముస్లిం మైనార్టీలకు అదనంగా రూ. 50 వేల సాయం**

**ఎన్టీఆర్ హౌసింగ్ పెండింగ్ బిల్లులపై కేంద్రంతో చర్చించాలని సూచన**

రాష్ట్రంలో 'అందరికీ ఇళ్లు' (హౌసింగ్ ఫర్ ఆల్) హామీని నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక భారీ లక్ష్యాన్ని నిర్దేశించారు. రానున్న మూడేళ్లలో 17 లక్షలకు పైగా ఇళ్లను నిర్మించి, పేదలకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఇకపై ప్రతి 3 నెలలకోసారి లక్ష్యానికి అనుగుణంగా సామూహిక గృహప్రవేశ కార్యక్రమాలను నిర్వహించాలని స్పష్టం చేశారు. శుక్రవారం సచివాలయంలో టిడ్కో, గృహనిర్మాణ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "ఎన్నికల్లో ఇచ్చిన 'హౌసింగ్ ఫర్ ఆల్' హామీని నెరవేర్చే ప్రక్రియ ఇప్పటికే మొదలైంది. ఇప్పటికే 3 లక్షలకు పైగా ఇళ్లలో సామూహిక గృహప్రవేశాలు చేయించాం. ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేసి 2029 జనవరి నాటికి పూర్తి చేయాలి. కూటమి ప్రభుత్వం మొత్తం 20 లక్షల ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మిగిలిన 17 లక్షల ఇళ్లను వచ్చే మూడేళ్లలో పూర్తి చేయాలి. దీనిలో భాగంగా వచ్చే ఉగాది నాటికి 5 లక్షల ఇళ్ల సామూహిక గృహప్రవేశాలు జరగాలి" అని దిశానిర్దేశం చేశారు.

2




ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ దీనిని బాధ్యతగా తీసుకోవాలని, త్వరలోనే టిడ్కో, గృహనిర్మాణ శాఖల సిబ్బందితోనూ సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు.

## ఉపాధ్యాయులకు గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి నారా లోకేశ్

- ఉపాధ్యాయులకు బోధనేతర బాధ్యతలు రద్దు చేస్తున్నట్లు ప్రకటన
- అభ్యసన ఫలితాల మెరుగుపైనే దృష్టి పెట్టాలని మంత్రి లోకేష్ సూచన
- ఏపీటీఎఫ్ నేతలతో సమావేశమై సమస్యలు విన్న మంత్రి
- పాత పెన్షన్, తెలుగు మీడియం కొనసాగింపుపై సంఘం వినతి
- అన్ని డిమాండ్లను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని లోకేశ్ హామీ



2



## సినీ నటుడు విజయ్‌కి షాకిచ్చిన తమిళనాడు పోలీసులు

2

- విజయ్ ప్రచారానికి అనుమతి నిరాకరించిన పోలీసులు
- డిసెంబర్ 4న సేలంలో తలపెట్టిన సభకు అనుమతి నిరాకరణ
- నాలుగు వారాల ముందే దరఖాస్తు చేసుకోవాలని సూచన

## ఢిల్లీ హైకోర్టులో గంభీర్ కుటుంబానికి భారీ ఊరట

- గంభీర్ ఫౌండేషన్‌పై క్రిమినల్ కేసును కొట్టేసిన ఢిల్లీ హైకోర్టు



2



2

## కృష్ణా జలాలపై రాష్ట్ర ప్రయోజనాలను కాపాడండి

- ఏపీ ప్రయోజనాలను కాపాడాలని విజ్ఞప్తి
- ట్రైబ్యునల్ ముందు ప్రభుత్వ వాదనలు బలహీనంగా ఉన్నాయని విమర్శ
- తెలంగాణ డిమాండ్లు, ఆల్మట్టి ఎత్తు పెంపుపై తీవ్ర ఆందోళన
- ఒక్క టీఎంసీ నీరు తగ్గినా టీడీపీ ప్రభుత్వానిదే బాధ్యత అని హెచ్చరిక

కృష్ణా నదీ జలాల వివాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వైసీపీ అధినేత జగన్ లేఖ రాశారు. కృష్ణా జలాల వివాదాల ట్రైబ్యునల్-%××% (కేడబ్ల్యూడీటీ-××) ముందు త్వరలో జరగనున్న విచారణలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని ఆయన తన లేఖలో విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ప్రభుత్వం కృష్ణా నదిలో 763 టీఎంసీల నీటిని తమ రాష్ట్రానికి కేటాయించాలని డిమాండ్ చేస్తున్న విషయాన్ని జగన్ ప్రస్తావించారు. ట్రైబ్యునల్ ఈ డిమాండ్‌కు అంగీకరిస్తే ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తన తుది వాదనలను బలంగా వినిపించి, ఏపీకి జరగబోయే నష్టాన్ని నివారించాలని సూచించారు.

## ఏపీలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల...

**మార్చి 16 నుంచి ఎగ్జామ్స్**

2



## సీఎం రేవంత్ రెడ్డికి నన్ను అరెస్ట్ చేసే ధైర్యం లేదు: కేటీఆర్



2

## బెట్టింగ్ యాప్స్‌కు ప్రచారం... సీఐడీ విచారణకు హాజరైన శ్రీముఖి,నిధి అగర్వాల్

- లక్డీకాపూల్ సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరైన సినీతారలు
- బెట్టింగ్ యాప్స్‌కు ప్రచారం చేసిన వారిని విచారిస్తున్న సీఐడీ
- జంగిల్ రమ్మీకి ప్రమోట్ చేసిన శ్రీముఖి

2





# గృహనిర్మాణ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష

**ప్రజల సంతృప్తే ముఖ్యం**

లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని సీఎం స్పష్టం చేశారు. "ప్రస్తుతం జరుగుతున్న లబ్ధిదారుల సర్వేను వేగంగా పూర్తి చేసి, అర్హుల జాబితాను గ్రామాల్లో ప్రదర్శించాలి. ప్రజలు తృప్తి చెందితేనే నాకు సంతృప్తి. లబ్ధిదారులు స్థలం కావాలని కోరితే కేటాయించండి... సొంత స్థలం ఉన్నవారికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వండి. ప్రతి వివరమూ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండాలి" అని చంద్రబాబు ఆదేశించారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన (%ీూహీూ% 1.0) కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు ఇస్తున్న అదనపు సాయాన్ని ఇకపై ముస్లిం మైనార్టీలకు కూడా వర్తింపజేస్తామని ప్రకటించారు. దీని ద్వారా 18 వేల మంది ముస్లిం మైనార్టీ లబ్ధిదారులకు అదనంగా రూ. 50 వేల చొప్పున సాయం అందుతుందని, దీనికి రూ. 90 కోట్లు అవసరమవుతాయని వివరించారు.

**పెండింగ్ బిల్లులపై కేంద్రంతో సంప్రదింపులు**

గత ప్రభుత్వ కక్షసాధింపు చర్యల వల్ల 2014-19 మధ్య కాలంలో నిర్మించిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ స్కీమ్‌కు సంబంధించిన రూ. 920 కోట్ల బిల్లులు నిలిచిపోయాయని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. "గత ప్రభుత్వం ఏ విధంగా ఈ బిల్లులను అడ్డుకుందో కేంద్రానికి వివరించి, వాటిని తిరిగి రాబట్టేందుకు సంప్రదింపులు జరపండి. గతంలో నరేగా పనులకు సంబంధించి ఆగిపోయిన బిల్లులను కూడా ఇదే తరహాలో తిరిగి వచ్చేలా చేశాం. అదే పద్ధతిలో ఈ హౌసింగ్ బిల్లులను కూడా సాధించాలి" అని అధికారులను ఆదేశించారు.

2014-19 మధ్య 8 లక్షల ఇళ్లు, 2019-24 మధ్య 5.80 లక్షల ఇళ్లు నిర్మించినట్లు అధికారులు ఈ సమావేశంలో వివరించారు. ఈ సమీక్షలో గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథితో పాటు టిడ్కో, హౌసింగ్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి నారా లోకేశ్

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇకపై బోధనపైనే పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని, వారికి ఎలాంటి బోధనేతర పనులు అప్పగించబోమని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల, మాజీ ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్ నేతృత్వంలోని ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరంలో వచ్చే నెలలో నిర్వహించే 'మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ (పీటీఎం)' మినహా ఉపాధ్యాయులకు ఇతర పనులేవీ ఉండవని హామీ ఇచ్చారు. డీఈఓ, ఎంఈఓలు కూడా కేవలం అభ్యసన ఫలితాలపైనే దృష్టి కేంద్రీకరించాలని, వారికి సర్వీస్ రూల్స్ వంటి బాధ్యతలు అప్పగించబోమని తేల్చిచెప్పారు. కడపలో విజయవంతమైన 'మోడల్ స్మార్ట్ కిచెన్ల'ను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. గత 17 నెలల్లో ఉపాధ్యాయ సంఘాలు తన దృష్టికి తెచ్చిన 423 సమస్యల్లో ఇప్పటికే 200 పరిష్కరించామని, మరికొన్ని పరిశీలనలో ఉన్నాయని వివరించారు.

**మంత్రి ముందు ఏపీటీఎఫ్ డిమాండ్లు**

ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ నేతలు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా, 2011కు ముందు ఉద్యోగంలో చేరిన వారికి టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, 2003కు ముందు చేరిన వారికి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియంను సమాంతరంగా కొనసాగించాలని, మండలానికి కనీసం ఒక తెలుగు మీడియం పాఠశాల ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న ఉమ్మడి సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించాలని, ఎంఈఓలుగా ప్రధానోపాధ్యాయులనే నియమించాలని కోరారు. యాప్‌లలో వివరాలు అప్‌లోడ్ చేసే భారాన్ని తగ్గించాలని, ఉపాధ్యాయుల బదిలీల వల్ల ఖాళీ అయిన పోస్టుల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. కేజీబీవీ టీచర్లకు టైమ్ స్కేల్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సరైన సర్వీస్ రూల్స్ రూపొందించాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలపై ప్రతి మూడు నెలలకోసారి సమావేశం నిర్వహించాలని విన్నవించారు.

ఉపాధ్యాయ సంఘం నేతలు లేవనెత్తిన అన్ని అంశాలను సావధానంగా విన్న మంత్రి లోకేశ్, వాటి సాధ్యాసాధ్యాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**విద్యావ్యవస్థపై మంత్రి లోకేశ్ ఫోకస్.. విద్యార్థినుల కోసం 'కలలకు రెక్కలు' పథకం**

రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసి, విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఐటీ, మానవ వనరుల అభివృద్ధి, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుక్రవారం ఉండవల్లిలోని తన నివాసంలో కళాశాల, ఇంటర్, పాఠశాల విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి శాఖల ఉన్నతాధికారులతో మూడు గంటలకు పైగా సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా, ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థినుల కోసం వచ్చే విద్యా సంవత్సరం నుంచి 'కలలకు రెక్కలు' అనే నూతన పథకాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించారు.

స్వదేశంలోనే కాకుండా విదేశాల్లో ఉన్నత చదువులు చదవాలనుకునే విద్యార్థినులకు ఈ పథకం కింద ఆర్థిక చేయూత అందిస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు. ఈ పథకానికి సంబంధించిన విధివిధానాలను త్వరితగతిన రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రం నుంచి 27,112 మంది విద్యార్థినులు విదేశాల్లో, 88,196 మంది స్వదేశంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నట్లు అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

ఇదే సమావేశంలో రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యల పట్ల లోకేశ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు, ఆత్మహత్యల నివారణకు మార్గాలను సూచించేందుకు శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఉమ నేతృత్వంలో ఐదుగురు సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

రాష్ట్రంలో విదేశీ, ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటుపై కూడా ఈ సమీక్షలో చర్చించారు. ఆస్ట్రేలియాకు చెందిన పలు ప్రముఖ వర్సిటీలతో చేసుకున్న ఒప్పందాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. విశాఖలో ఎడ్యుసిటీ, ప్రపంచస్థాయి ఏవియేషన్ యూనివర్సిటీతో పాటు అంతర్జాతీయ ఫ్లయింగ్ స్కూల్ ఏర్పాటుపై దృష్టి సారించాలని సూచించారు.

రాజ్యాంగ దినోత్సవమైన ఈ నెల 26న రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో విద్యార్థులతో 'మాక్ అసెంబ్లీ' నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 'బాలల భారత రాజ్యాంగం' పుస్తకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు.



## హెచ్‌ఎం వుడతా వెంకటేశ్వరరావుకు మంత్రి నారా లోకేష్ ప్రశంస

ఆలమూరు, : ఆలమూరు మండలం చింతలూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వుడతా వెంకటేశ్వరరావుకు అరుదైన గౌరవం దక్కింది. రాష్ట్ర విద్య, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ తన ట్విట్టర్ ఖాతాలో వుడతా వెంకటేశ్వరరావును అభినందిస్తూ వీడియో పోస్ట్ చేశారు. బోధనలో వెంకటేశ్వరరావు అనుసరిస్తున్న వినూత్న పద్ధతులు ఆకట్టుకునేలా ఉన్నాయని ప్రశంసించారు. తన కుమార్తె వైష్ణవిని తాను బోధించే ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తూ ప్రజలకు ప్రభుత్వ బడులపై నమ్మకం కల్పించేలా మార్గదర్శకులుగా నిలిచారని ప్రశంసించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తో సహా వివిధ సామాజిక అంశాలపై స్ఫూర్తిదాయకమైన బోధనతో విద్యార్థుల్లో చైతన్యం నింపేలా ఉన్న వీడియోలు బాగున్నాయని అభినందించారు. మంత్రి నారా లోకేష్ ప్రశంసలు అందుకున్న వెంకటేశ్వరరావును పలువురు అభినందించారు.

# బెట్టింగ్ యాప్స్‌కు ప్రచారం... సీఐడీ విచారణకు హాజరైన శ్రీముఖి,నిధి అగర్వాల్

బెట్టింగ్ యాప్స్‌కు ప్రచారం చేసిన వ్యవహారంలో ప్రముఖ సినీ తారలు నిధి అగర్వాల్, శ్రీముఖి, అమృతా చౌదరి సీఐడీ అధికారుల ఎదుట విచారణకు హాజరయ్యారు. బెట్టింగ్ యాప్స్‌కు ప్రచారం చేసిన ప్రముఖులను సీఐడీ అధికారులు వరుసగా విచారిస్తోన్న విషయం తెలిసిందే. ఇటీవల నటులు విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్‌లను సీఐడీ అధికారులు విచారించారు. యాప్స్‌ను ప్రమోట్ చేసిన వారిని సీఐడీ వరుసగా విచారణకు పిలుస్తోంది. హైదరాబాద్‌లోని లక్డీకాపూల్‌లోని సీఐడీ కార్యాలయానికి వీరు విచారణకు హాజరయ్యారు. బెట్టింగ్ యాప్స్ యువత ప్రాణాలను బలిగొన్న నేపథ్యంలో, వీటిని ప్రమోట్ చేసిన ప్రముఖులపై కొన్ని నెలల క్రితం కేసు నమోదైంది. రాష్ట్రంలో బెట్టింగ్ యాప్స్ అంశంపై దర్యాప్తు జరిపేందుకు ప్రభుత్వం సీఐడీ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. శ్రీముఖి జంగిల్ రమ్మీ యాప్‌ను ప్రమోట్ చేయగా, అమృత చౌదరి పలు బెట్టింగ్ యాప్స్‌కు ప్రచారం చేశారు.

# మాక్ అసెంబ్లీ స్టూడెంట్ ఎమ్మెల్యేగా ఎంపికైన అలమూరు విద్యార్థి.

ఆలమూరు, రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నవంబర్ 26న అమరావతిలో జరగనున్న విద్యార్థుల మాక్ అసెంబ్లీ కోసం అలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న అనసూరి లోకేష్ కుమార్ స్టూడెంట్ ఎమ్మెల్యేగా ఎంపిక కావడం పట్ల కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సంతోషం వ్యక్తం చేశారు. రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో ఎంపికైన లోకేష్ కుమార్‌ను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దుశ్శాలువా కప్పి ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రేరణతో జరుగుతున్న విద్యార్థుల మాక్ అసెంబ్లీలో చోటు పొందడం ఒక అరుదైన అవకాశం అని, ఇది ప్రతీ ఒక్కరికీ దక్కేది కాదని పేర్కొన్నారు. ఇలాంటి అవకాశాన్ని అదృష్టంగా భావించి మరింత కృషితో ముందుకు సాగాలని లోకేష్‌కు సూచించారు. కొత్తపేట నియోజకవర్గానికి స్టూడెంట్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించనున్న లోకేష్‌కు ఎమ్మెల్యే సత్యానందరావు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# కృష్ణా జలాలపై రాష్ట్ర ప్రయోజనాలను కాపాడండి:

ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వం కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను కాపాడటంలో చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని జగన్ ఆరోపించారు. "ప్రభుత్వం ట్రైబ్యునల్ ముందు బలహీనమైన వాదనలు వినిపిస్తోంది. రాయలసీమ ప్రాజెక్టుల విషయంలోనూ ప్రభుత్వ వైఖరి నిర్లక్ష్యంగా ఉంది" అని లేఖలో పేర్కొన్నారు.ఆల్మట్టి డ్యామ్ ఎత్తును 519.16 మీటర్ల నుంచి 524.256 మీటర్లకు పెంచేందుకు అవసరమైన భూసేకరణకు కర్ణాటక ప్రభుత్వం అనుమతులు ఇవ్వడాన్ని కూడా జగన్ ప్రస్తావించారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వ వైఖరి సరిగా లేకపోవడం వల్లే పొరుగు రాష్ట్రాలు ఏపీకి నష్టం కలిగించే చర్యలు తీసుకుంటున్నాయని విమర్శించారు.1996లో చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచే పనులు మొదలయ్యాయని, అప్పుడు రైతులు, ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేసినా ఆయన పట్టించుకోలేదని జగన్ ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఆల్మట్టి ఎత్తు పెంపునకు బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ అనుమతి ఇచ్చిందని, 2014లో కూడా టీడీపీ ప్రభుత్వం కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను తెలంగాణకు వదులుకుందని ఆరోపించారు."ఈ కీలక తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరించి, కృష్ణా జలాలపై మన హక్కులను కాపాడాలి. బచావత్ ట్రైబ్యునల్ కేటాయించిన 512 టీఎంసీల నికర జలాల్లో ఒక్క టీఎంసీ తగ్గినా, అందుకు టీడీపీ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది" అని జగన్ తన లేఖలో స్పష్టం చేశారు.

# ఏపీలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల...

## మార్చి 16 నుంచి ఎగ్జామ్స్

ఆంధ్రప్రదేశ్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి (SSC) పబ్లిక్ పరీక్షల షెడ్యూల్‌ను సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు (BSEAP) శుక్రవారం ప్రకటించింది. ఈ పరీక్షలను మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహించనున్నట్లు బోర్డు వెల్లడించింది. ప్రతిరోజూ ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి.

ఈ ప్రకటనతో విద్యార్థులకు పరీక్షల సన్నద్ధతపై స్పష్టత వచ్చింది. హాల్ టికెట్లు, ఇతర వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ bse.ap.gov.in ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

పరీక్షల తేదీల పూర్తి వివరాలు

మార్చి 16: ఫస్ట్ లాంగ్వేజ్ (పేపర్-1)
మార్చి 18: సెకండ్ లాంగ్వేజ్
మార్చి 20: ఇంగ్లీష్
మార్చి 23: గణితం
మార్చి 25: ఫిజిక్స్ (భౌతికశాస్త్రం)
మార్చి 28: బయాలజీ (జీవశాస్త్రం)
మార్చి 30: సోషల్ స్టడీస్ (సాంఘికశాస్త్రం)
మార్చి 31: ఫస్ట్ లాంగ్వేజ్ (కాంపోజిట్ పేపర్-2)
ఏప్రిల్ 1: OSSSC సెకండ్ లాంగ్వేజ్ (పేపర్-2)

# ఢిల్లీ హైకోర్టులో గంభీర్ కుటుంబానికి భారీ ఊరట

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు ఢిల్లీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. కరోనా మహమ్మారి సెకండ్ వేవ్ సమయంలో అనుమతి లేకుండా మందులు నిల్వ చేసి, పంపిణీ చేశారన్న ఆరోపణలపై గౌతమ్ గంభీర్ ఫౌండేషన్‌పై నమోదైన క్రిమినల్ కేసును హైకోర్టు శుక్రవారం కొట్టివేసింది.జస్టిస్ నీనా బన్సల్ కృష్ణ నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. గంభీర్ ఫౌండేషన్, గంభీర్, అతడి కుటుంబ సభ్యులు దాఖలు చేసిన పిటిషన్లను అనుమతిస్తూ.. ఈ కేసులో మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు జారీ చేసిన సమన్లను, క్రిమినల్ ఫిర్యాదును కూడా రద్దు చేస్తున్నట్లు స్పష్టం చేసింది.కరోనా వ్యాప్తి తీవ్రంగా ఉన్న సమయంలో, ఫౌండేషన్ ద్వారా అధీకృత డీలర్ల నుంచే మందులు కొనుగోలు చేసి, మెడికల్ క్యాంపుల ద్వారా ప్రజలకు ఉచితంగా అందించామని పిటిషనర్లు వాదించారు. ఇది పూర్తిగా సేవా కార్యక్రమమని, ఇందులో ఎలాంటి లాభాపేక్ష లేదని కోర్టుకు విన్నవించారు.అయితే, డ్రగ్స్ కంట్రోల్ డిపార్ట్‌మెంట్ విచారణ ఆధారంగా ఈ కేసు నమోదైంది. ఫౌండేషన్ లైసెన్సులు లేకుండా ఫావిపిరవిర్ (ఫాబిఫ్లూ) వంటి కోవిడ్ మందులను నిల్వ చేసిందని, ఇది డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టాన్ని ఉల్లంఘించడమేనని ప్రాసిక్యూషన్ ఆరోపించింది. దీంతో కింది కోర్టు గంభీర్‌తో పాటు అతడి కుటుంబ సభ్యులకు సమన్లు జారీ చేసింది.

తాజా తీర్పుతో, ఇదే తరహా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలు ప్రవీణ్ కుమార్, ఇమ్రాన్ హుస్సేన్‌లకు కూడా ఊరట లభించే అవకాశం ఉందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

# సినీ నటుడు విజయ్‌కి షాకిచ్చిన తమిళనాడు పోలీసులు

ప్రముఖ తమిళ నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్‌కి తమిళనాడు పోలీసులు షాక్ ఇచ్చారు. ఆయన ప్రచారానికి అనుమతి నిరాకరించారు. కొద్ది నెలల క్రితం జరిగిన కరూర్ దుర్ఘటన నేపథ్యంలో పోలీసులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో డిసెంబర్ 4న సేలంలో నిర్వహించ తలపెట్టిన ప్రచార సభ కోసం టీవీకే పార్టీ పోలీసుల అనుమతి కోసం దరఖాస్తు చేసింది. దీనిని పోలీసు శాఖ తిరస్కరించింది.భవిష్యత్తులో విజయ్ ప్రచార సమావేశాలకు అనుమతి కోరినట్లయితే కార్యక్రమం తేదీకి నాలుగా వారాల ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. తొలుత భద్రతా సమస్యల కారణంగా అనుమతి ఇవ్వలేమని పోలీసులు పేర్కొన్నారు. ఆ తర్వాత పంపిన అధికారిక లేఖలో కారణాలను పేర్కొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి నన్ను అరెస్ట్ చేసే ధైర్యం లేదు: కేటీఆర్

సీఎం రేవంత్ రెడ్డికి తనను అరెస్ట్ చేసే ధైర్యం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, ప్రభుత్వంపై, కాంగ్రెస్ నేతలపై కీలక వ్యాఖ్యలు చేశారు. "ఈ-కార్ రేసు కేసులో ఏమీ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. నేను ఏ తప్పూ చేయలేదు. అందుకే లై డిటెక్టర్ టెస్టుకైనా సిద్ధంగా ఉన్నా" అని కేటీఆర్ స్పష్టం చేశారు.పార్టీ మారిన ఎమ్మెల్యేల వ్యవహారంపై కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కడియం శ్రీహరిని కాపాడేందుకే దానం నాగేందర్‌తో రాజీనామా చేయించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఒకవేళ స్పీకర్ పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తే ప్రభుత్వం పరువు పోతుందని, ఆ ముప్పు నుంచి తప్పించుకోవడానికే కాంగ్రెస్ ఈ రాజీనామా డ్రామాకు తెరలేపిందని విమర్శించారు. ముందుగా ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి, ఉపఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు.రాష్ట్రంలో ముందుగా జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తాయని, ఆ తర్వాతే ఉపఎన్నికలు జరుగుతాయని కేటీఆర్ జోస్యం చెప్పారు. ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ, ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తోందని ఆయన విమర్శించారు.

# సంక్షేమం పేదల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వమే చేసింది

## - కులాస్‌పూర్ పెద్ద చెరువులో చేప పిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
తెలంగాణ రాష్ట్రంలోనే కాదు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా పేదల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. మోపాల్ మండలం కులాస్‌పూర్ పెద్ద చెరువులో చేప పిల్లలను రాష్ట్ర మత్స్యశాఖ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగపుత్రుల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం 100 శాతం సబ్సిడీపై చేప పిల్లలను అందిస్తోందన్నారు. చెరువులను శుభ్రంగా ఉంచడం, కాలుష్యం లేకుండా సంరక్షించడం, గంగపుత్రుల కీలక బాధ్యతని సూచించారు. చెరువుల్లో పెంచిన చేపలను మార్కెట్‌లో అమ్ముకోవడం ద్వారా గంగపుత్రులకు మంచి లాభాలు వస్తాయని అన్నారు. అలాగే సంవత్సరానికి మూడు సార్లు గంగపుత్రులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి, వారికి లైసెన్సులు జారీ చేయాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల




కోసం ఉచిత రేషన్ బియ్యం, ఉచిత రేషన్ కార్డ్,ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరా శక్తి క్యాంటీన్లు వంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిందని అయితే కేంద్ర ప్రభుత్వం మాత్రం బీసీలకు వ్యతిరేక దృక్పథంతో వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చి పోటీలో దింపుతామని స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు కాంగ్రెస్ పార్టీని



ఓడించడానికి ఒకటయ్యాయని, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కూడా ఈ రెండు పార్టీలు కలిసి ప్రచారం చేశాయి కానీ ప్రజలు కాంగ్రెస్ వైపు నిలబడి అభ్యర్థిని గెలిపించారని చెప్పారు. కులాస్‌పూర్ చెరువును పర్యాటక స్థలంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. చెరువులో దిగేందుకు మెట్లు, గట్టు పక్కన ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్,ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి, మండల తహసీల్దార్, మత్స్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనం గా గంగపుత్రుల మత్స్యకార దినోత్సవం

అక్షరవిజేత మామడ:
మండలం లోని అయగ్రామాల్లో ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని ఘనం గా జరుపుకున్నారు. పొన్కల్ గ్రామం లో స్థానిక గంగపుత్ర సంఘభవనం లో జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం పలువురు గంగపుత్రుల మాట్లాడుతూ....ప్రపంచ మత్స్య దినోత్సవం అనేది ప్రతి సంవత్సరం నవంబరు 21న ప్రపంచవ్యాప్తంగా జరుపబడుతోంది. మత్స్యకారులకు గుర్తింపును అందించడంకోసం, మత్స్య పరిశ్రమకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలనే ఆకాంక్షతో ఆరోగ్యకరమైన సముద్ర పర్యావరణ వ్యవస్థల ప్రాముఖ్యతను తెలియపరచడానికి మత్స్యకార సంఘాలు ఈ దినోత్సవం నిర్వహిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు పొట్టేల్లి శ్రీనివాస్,కార్యదర్శి చిట్యాల రవి,సభ్యులు పందిరి నర్సయ్య,గంగన్న, చిట్యాల ప్రవీణ్,ఎంగన్న నర్సయ్య ప్రణయ్,ఎర్రోళ్ల రాజు, కల్లెడ శివ, పుట్టి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు




# ఉమ్మడి జిల్లా టీజీపీఈఈఓఏ కమిటీ ఎన్నిక

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నిజామాబాద్ డివిజన్ కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాన్ని కామారెడ్డి డీపీఈఓ కార్యాలయంలో నిర్వహించారు. పీఅండ్ఈఐ సీహెచ్.విలాస్ కుమార్ ఎన్నికల అధికారిగా, పరిశీలకులుగా వ్యవహరించారు. అధ్యక్షులుగా ఆర్మూర్ పీ అండ్ ఈఐ ఎస్ హెచ్ ఓ ఎ.అంజిత్ రావు,జనరల్ సెక్రటరీగా కామారెడ్డి పీ అండ్ ఎస్ఐ ఎస్ హెచ్ ఓ ఎం.విక్రమ్ కుమార్,అసోసియేట్ ప్రెసిడెంట్ గా నిజామాబాద్ పీ అండ్ ఎస్ఐ, ఎస్ హెచ్ ఓ ఎ.గంగాధర్, వైస్ ప్రెసిడెంట్ గా బోధన్ పీ అంద్ ఈఐ, ఎస్ హెచ్ ఓ భాస్కరరావు, కోశాధికారిగా ఆర్మూర్ పీ అండ్ ఎస్ఐ,ఎస్ హెచ్ ఓ జె.ప్రమోద్ చైతన్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నిజామాబాద్ పీ అండ్ ఎస్ఐ, ఎస్ హెచ్ ఓ మల్లేష్, జాయింట్ సెక్రటరీగా నిజామాబాద్ పీ అండ్ ఈఐ, ఏసీ,ఎన్ ఫోర్స్ మెంట్ ఎ.వెంకటేష్ లను ఎన్నుకున్నారు. ఈసీ మెంబర్లుగా బాన్సువాడ పీ అండ్ ఈఐ ఎస్ హెచ్ ఓ బి.దిలీప్, దోమకొండ పీ అండ్ ఈఐ ఎస్ హెచ్ఓ మధుసూదన్ రావు, బాన్సువాడ పీ అండ్ ఈ ఎస్ఐ ఎస్ హెచ్ ఓ తేజస్విని, కామారెడ్డి పీ అండ్ ఈఎస్ఐ డీటీఎఫ్ శరత్ లను ఎన్నుకున్నారు.

# ముల్కనూర్ మోడల్ స్కూల్లో స్టూడెంట్స్ ఎన్నికలు

## -బయో టాయిలెట్ల ప్రారంభ కార్యక్రమం నిర్వహణ



అక్షర విజేత: చిగురుమామిడి:
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్లో విద్యార్థులను నాలుగు హౌస్లుగా విభజించి ఎన్నికల నిర్వహణ చేశారు. హెడ్ బాయ్ హెడ్ గర్ల్ డిప్యూటీ హెడ్ బాయ్ డిప్యూటీ హెడ్ గర్ల్ హౌస్ కెప్టెన్,హౌస్ వైస్ కెప్టెన్ ల చేత ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు.అదే విధంగా నెస్లే కంపెనీవారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా నిర్మించిన బయో మాడ్యులర్ టాయిలెట్లను జిల్లా విద్యాధికారి శ్రీ రామ్ మొండయ్య ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ బలాలను బలహీనతలను తెలుసుకొని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ క్రమశిక్షణ తో లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్,స్టేట్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అంకిత్, సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్, సిడబ్ల్యుడి అధికారిని కృపా రాణి, నెస్లే కంపెనీ బాధ్యులు వసీం, జాకీర్, సి.అర్.పి ఆంజనేయులు,సోషల్ డిపార్ట్మెంట్,రాములు, సురేందర్,ఆసిఫ్ అలీ, పరశురాములు,ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ ఇర్షాద్ అలీ, నవీన్ కుమార్ పిడి రమ్యా యాదవ్ పాల్గొన్నారు.





# ఆయిల్ పామ్ పంటలపై రైతులు దృష్టి సారించాలి

అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
పెద్ద శంకరంపేట్ మండలంలో దీర్ఘ కాలిక ఆదాయంపై ఆలోచన చేయాలి మండలంలో ఇప్పటికి 50 ఎకరాలలో సాగు చేయడానికి మొగ్గు చూపారు.. వీరికి త్వరలోనే మొక్కలు సరఫరా చేసి నాటడం జరుగుతుంది అలాగే మరో 50 ఎకరాలు పరిశీలన లో ఉన్నాయి. ఈ రోజు శంకరంపేట్ లోని వెంకటాపూర్ గ్రామంలోని శివ కుమార్ మరియు సంతోష్ కుమార్ ల 20 ఎకరాల భూమి లివ్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ జాన్సన్ మరియు ఏ ఇ వో లు అఖిల్, వినీత్ లతో కలిసి మండల వ్యవసాయ అధికారి నాగం క్రిష్ణ పరిశీలించి త్వరలోనే డ్రిప్ కొరకు సర్వే చేపించడం జరుగుతుంది..

# పార్కిన్సన్ వ్యాధిని తొలి దశలోనే నయం చేయొచ్చు

## - యశోద హాస్పిటల్ వైద్యులు డా.బర్గోహైన్




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
పార్కిన్సన్ వ్యాధిని తొలి దశలో మందుల ద్వారా నయం చేయవచ్చని, వ్యాధి ముదిరితే డీప్ బ్రెయిన్ స్టిములేషన్ అనే శస్త్ర చికిత్స ద్వారా నియంత్రించవచ్చని యశోద ఆసుపత్రి వైద్యులు డా.బర్గోహైన్ తెలిపారు. శుక్రవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిబిఎస్ ద్వారా రోగుల జీవితం మెరుగుపడుతుందన్నారు. పార్కిన్సన్ వ్యాధి అనేది ఒక ప్రగతిశీల మెదడు వ్యాధి అని ఇది లక్షలాదిమందిని ప్రభావితం చేస్తుందన్నారు. భారతదేశంలో పార్కిన్సన్ వ్యాధి యొక్క వ్యాప్తి ప్రతి లక్ష జనాభాకు 15 నుండి 43 కేసుల మధ్య ఉంటుందని అంచనా వేశారు. జీవన దీర్ఘత్వం పెరుగుతుండడంతో పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్న వారి సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. డిబిఎస్ ద్వారా దీర్ఘకాలిక వ్యాధులైన రక్తపోటు, మధుమేహం లాంటి వ్యాధులను అరికట్ట వచ్చాన్నారు. డిబిఎస్ మెదడులో రెండు వైపులా చికిత్స చేయగలదని, ఇది రెండు అవయవాలపై ప్రభావం చూపే రోగులకు లాభదాయకమన్నారు. ఈ సమావేశంలో వైద్యులు ప్రసాద్, రుక్మిణి పాల్గొన్నారు.

# కేటీఆర్‌పై కక్ష సాధింపు చర్యలు

## -స్థానిక ఎన్నికల్లో లబ్ధికోసమే చిల్లర యత్నం

## -నాయకులు దాచారం కనకయ్య

అక్షర విజేత గజ్వేల్ :



ఎలాంటి అవినీతి జరగని ఫార్ములా ఈ-కార్ రేస్‌లో విచారణకు ఏసీబీ అనుమతి ఇస్తూ గవర్నర్ ఆమోదం తెలుపడంతో బీఆర్ఎస్‌పై కాంగ్రెస్, బీజేపీ లు కలిసి కుట్రలు చేస్తున్నాయనీ మండల బిఅర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య ఆరోపించారు.శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రాజకీయ కక్ష సాధింపు చర్యలను ఖండిస్తున్నట్టువర్కింగ్ ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్‌ను కట్టడి చేసేందుకు, రాజకీయ క్షేత్రంలో కేటీఆర్‌ను ఎదుర్కొనేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బీజేపీ కలిసి పనిచేస్తున్నాయని విమర్శించారు. పాలనచేతగా సంక్షేమ పథకాలు అమలు చేయలేక హామీలు అమలు చేయలేక ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతున్నా ఎన్నికల ముందు ఇలాంటి కేసుల అంశాన్ని తెరపైకి తెచ్చి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ధ్వజమెత్తారు.రెండేండ్లుగా ఫార్ములా ఈ-రేస్‌పై విచారణ పేరుతో ప్రభుత్వం కొండను తవ్వి ఎలుకను పట్టలేకపోయిందని ఎద్దేవా చేశారు. మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో కాంగ్రె స్ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు కక్షపూరిత రాజకీయాలకు ప్రభుత్వం పూనుకున్నదని మండిపడ్డారు. విచారణ పేరిట కేటీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని రేవంత్‌రెడ్డి చూస్తున్నారని చెప్పారు. ఫార్ములా ఈ -కార్ రేస్‌తో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని పెంచి తెలంగాణ రాష్ట్రాన్ని కేటీఆర్ ప్రపంచ వ్యాప్తం చేశారని గుర్తుచేశారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా హామీలు అమలయ్యే వరకు కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని స్పష్టంచేశారు.కేటీఆర్ కు బిఆర్ఎస్ అండగా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ అక్రమ కేసులను న్యాయపరంగా ఎదుర్కొంటామని తేల్చి చెప్పారు.

# రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపిక..

అక్షర విజేత గజ్వేల్ :
కుకునూరు పల్లి మండలంలోని చిన్న కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఏం ,కీర్తన పి,రుచిత రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపికయ్యారు.ఉమ్మడి మెదక్ జిల్లాలో జరిగినటువంటి 69 ఎస్ జీ ఎఫ్ జూనియర్ ఖో ఖో బాలికల పోటీలు జరిగాయి. ఇందులో ఏం, కీర్తన పి రుచిత ప్రతిభ కనబరిచి సిద్దిపేట జిల్లా ప్రథమ స్థానం గెలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వారు పాల్గొంటారని పిడి తెలిపారు. ఆ విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు అభినందించారు.విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు,కృతజ్ఞతలు తెలిపారు.



## కేసీఆర్ కుటుంబాన్ని అప్రతిష్ఠపాలు చేయడానికే

# కేటీఆర్ పై తప్పుడు కేసు

## కాంగ్రెస్ ప్రభుత్వం తీరు దుర్మార్గం -మాజీ ఎమ్మెల్యే పి శశిధర్ రెడ్డి

అక్షరవిజేత,పాపన్నపేట
కెసిఆర్ కుటుంబాన్ని అప్రతిష్ట పాలు చేయడానికి కేటీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు కేసు నమోదు చేసిందని, ఇది ప్రభుత్వ దుర్మార్గ చర్య అని మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ-ఫార్ములా ఈ రేసుతో పాటు అనేక కంపెనీలు తెచ్చి హైదరాబాదు యొక్క కీర్తి ప్రతిష్టలను పెంచి,ప్రపంచవ్యాప్తంగా పేరు తీసుకొచ్చిన కేటీఆర్ ను టార్గెట్ చేయడం తగదన్నారు. తప్పుడు కేసులు పెట్టి విచారణ పేరిట కేసీఆర్ కుటుంబాన్ని, బిఆర్ఎస్ పార్టీని అప్రతిష్ట పాలు చేయాలని చూస్తున్నారని అన్నారు.కానీ కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ ను ఏమి చేయలేదని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్ పై నమోదు చేసిన కేసులో పసలేదని, ఇలాంటి కేసులు కోర్టులో నిలబడవని, కేటీఆర్ పై కేసును తీవ్రంగా ఖండిస్తున్నట్లు శశిధర్ రెడ్డి పేర్కొన్నారు.



# పాత డిజైన్ ప్రకారమే మంచిప్ప రిజర్వాయర్

## - మంచిప్పలో నూతన పల్లె దవాఖాన ప్రారంభించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి






అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పాత డిజైన్ ప్రకారమే మంచిప్ప రిజర్వాయర్ నిర్మాణం జరుగుతుందని, మంచిప్ప గ్రామం, పరిసర తండాలకు ఎటువంటి ఇబ్బంది ఉండదని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. భూపతిరెడ్డి స్పష్టం చేశారు. మంచిప్ప గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానను శుక్రవారం ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె దవాఖానా గ్రామస్తులకు, చుట్టుపక్కల తండాలకు ఈ దవాఖాన ఎంతో ఉపయోగకరమని ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, వ్యాధిగ్రస్తులు నాణ్యమైన వైద్యం పొందడానికి ఇది పెద్ద సహాయమని తెలిపారు. పాత డిజైన్ ప్రకారమే రిజర్వాయర్ నిర్మాణం జరుగుతుందని, ఒక్క గుంట భూమి కూడా ప్రజల నుంచి తీసుకోబోదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని,కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం అని పేర్కొన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లక్షా 50 వేల రుణ భరోసా కల్పించామని చెప్పారు. మహిళా సంఘాలు కలిసి బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే మోడల్, సోలార్ ప్లాంట్‌ల ద్వారా విద్యుత్ సరఫరా వంటి వినూత్న కార్యక్రమాలు ప్రభుత్వానికి బలం చేకూర్చుతున్నాయని తెలిపారు. అదే విధంగా మునుపటి ప్రభుత్వంలో మంచిప్ప రిజర్వాయర్ పరిమాణం పెంచే నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజలతో కలిసి తాము కూడా నిరసన తెలిపిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పాత డిజైన్‌కే కట్టుబడి ఉన్నామని అన్నారు. గత ప్రభుత్వంలో మంచిప్ప బ్యాంకును ఎత్తివేయాలని ప్రయత్నించగా, తాము గెలవగానే ఆ నిర్ణయాన్ని నిలిపివేసినట్లు తెలిపారు. త్వరలో క్రొత్త బ్యాంక్ భవనాన్ని ప్రారంభించబోతున్నామని చెప్పారు. రాబోయే మూడు సంవత్సరాల్లో మంచిప్ప గ్రామంలో ఎవరూ ఇల్లు లేకుండా ఉండకుండా, అందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, మండల అధ్యక్షులు సాయి రెడ్డి,మండల యూత్ అధ్యక్షులు రాజేష్, మాజీ జెడ్పిటిసి మోహన్,మాజీ ఎంపీటీసీ శంకర్,వైద్యులు,ఆరోగ్య సిబ్బంది, స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# హోంగార్డుల ఆరోగ్యం ఆర్థిక భద్రత కోసం ఆరోగ్య భీమా

## - అదనపు డిసిపి (ఎఆర్) కె. రామచంద్ర రావు

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : హోంగార్డుల ఆరోగ్యం, ఆర్థిక భద్రత కోసం ఆరోగ్య భీమా రక్షణగా నిలుస్తుందని అదనపు డిసిపి (ఎఆర్) కె. రామచంద్ర రావు అన్నారు. నిజామాబాదు జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో అదనపు డిసి.పి (ఎఆర్) కె. రామచంద్ర రావు హోంగార్డుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య భీమా పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు డిసిపి (ఎఆర్) మాట్లాడుతూ పోలీసు వ్యవస్థలో అత్యంత ముఖ్య భూమిక పోషించే హోంగార్డులు ఆరోగ్యంగా, ఆర్థికంగా భద్రంగా ఉండటం మా మొదటి బాధ్యత అన్నారు. సేవలో నిమగ్నమయ్యే సమయంలో ఎలాంటి అనారోగ్య సమస్య వచ్చినా, ఆరోగ్య




భీమా మీకు రక్షణ కవచంలా నిలుస్తుందని తెలిపారు. చిన్న సమస్యలు పెద్ద భారం కాకుండా ముందుగానే భీమా తీసుకోవడం ద్వారా కుటుంబాల భవిష్యత్తు పదిలమవుతుందన్నారు. మీ ఆరోగ్యం %-% మీ కుటుంబ ఆనందం. అందరికీ పూర్తి అవగాహనతో, నిర్భయంగా ఆరోగ్య భీమా తీసుకొని భద్రతను పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ హెచ్.సతీష్ (హోమ్ గార్డ్స్), శేఖర్ బాబు (ఎమ్.టి.ఓ), కె. శ్రీనివాస్ (అడ్మిన్), తిరుపతి (వెల్ఫేర్), కార్పొరేట్ శాలరీ మేనేజర్ సి.వెంకటేష్, బ్యాంక్ అధికారులు, హోంగార్డ్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.





# ఈగల రాములు గురుస్వామి 18వ మెట్టు మహాపడి పూజలో ఎమ్మెల్యే.

### మినీఫంక్షన్ హాల్ ను అభివృద్ధి చేస్తాం.-ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
మినీ ఫంక్షన్ హాల్ ను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్ లో బ్రహ్మశ్రీ బి.వి.రమణ గురుస్వామి ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ ఈగల రాములు గురుస్వామి నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజా కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ఎంతో భక్తి భావంతో కఠినమైన అయ్యప్ప స్వామి మాల ధరించి దీక్షలు చేపట్టడం, అందులో భాగంగా ఈగల రాములు గురుస్వామి 18 వసారి మాల ధరించి మహా పడిపూజ ఇంత పెద్ద ఎత్తున చేపట్టడం నిజంగా సంతోషించ దగ్గ విషయమన్నారు. అదేవిధంగా అంబేద్కర్ నగర్ లో అసంపూర్తిగా ఉన్న మినీ ఫంక్షన్ హాల్ను ప్రత్యేక నిధులు కేటాయించి పూర్తి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంబళ్లపల్లి గుర్నాథ్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ వైస్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు, బర్ల మంగా జగదీశ్వర్ యాదవ్ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి కొత్తకుర్మ శివ కుమార్ మాజీ కౌన్సిలర్లు భర్తకి జగన్, ఆకుల యాదగిరి పలువురు అయ్యప్ప గురు స్వాములు నాయకులు ప్రజాప్రతినిధిలు తదితరులు పాల్గొన్నారు

# రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన బోర్ మోటార్ ప్రారంభం

## -బండి సంజయ్ కు ధన్యవాదాలు తెలిపిన గౌడ సంఘం నాయకులు



అక్షర విజేత: చిగురుమామిడి
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంపీ నిధుల ద్వారా వేసిన బోర్ కి శుక్రవారం మోటార్ బిగించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ గుడికి అడగగానే బోర్, మోటార్ మంజూరు చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పోలో సంతోష్ మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ముంజ చంద్రయ్య,గ్రామగౌడ సంఘం అధ్యక్షులు ముంజ వెంకన్న,బొంగొని శ్రీనివాస్,పచ్చిమట్ల మధుసూదన్,బొంగోని రమేష్,పచ్చిమట్ల రాజ్ కుమార్,పైడిపల్లి తిరుపతి మిడిదొడ్డి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు



# చిగురుమామిడి మండలంలో రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదలలో ఇద్దరు మృతి



అక్షర విజేత: చిగురుమామిడి:
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల పరిధిలోనీ రెండు వేర్వేరు ప్రదేశాలలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. కొండాపూర్ గ్రామ శివారులో గురువారం అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో సుందరగిరి నుండి హుస్నాబాద్ వైపు వెళుతున్న టూ-వీలర్ %టూ15జుఎ%4957 (పల్సర్) నియంత్రణ కోల్పోవడంతో రోడ్డు పక్కనున్న పొదల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ తీవ్ర తల గాయాలతో గాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన దొంతరవేణి విజయ్ కుమార్(22) మృతిచెందాడు. అదే విధంగా శుక్రవారం ఉదయం సుందరగిరి నుండి గాగిరెడ్డిపల్లె వెళ్ళే గ్రామ శివారులో పొలాల దారి నుండి మెయిన్ రోడ్డులోకి వస్తున్న ట్రాక్టర్ అకస్మాత్తుగా ముందుకు రావడంతో, ట్రాక్టర్ టీవీఎస్ ఎక్సెల్ బండి వెనుక భాగాన్ని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో బైక్ డ్రైవర్ సుందరగిరి గ్రామానికి చెందిన గందె రాజయ్య (69) నేలకుపడి తీవ్ర గాయాలు పొందాడు. అంబులెన్స్‌లో హుస్నాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యులు మృతి చెందినట్లుగా తెలిపారు.ఈ రెండు ప్రమాదాలపై కేసులు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు ఎస్.ఐ సాయికృష్ణ తెలిపారు.ఎస్.ఐ మాట్లాడుతూ వాహనదారు లు జాగ్రత్తగా బండి నీ జాగ్రత్తగా హెల్మెట్ ధరించి నడపాలన్నారు మద్యం సేవించి వాహనాలు నడప వద్దన్నారు

# దళితవాడలకు మహర్దశ

అక్షర విజేత ఎర్రుపాలెం:
మధిర నియోజకవర్గంలోని అన్ని దళితవాడలకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక కృషితో సిసి రోడ్లు మంజూరు చేసినట్లు ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా దళితవాడలు ఎంతో వెనకబాటుకు గురై అద్వానంగా ఉన్న రోడ్లకు కాంగ్రెస్ ప్రజా పాలనలో మహర్దశ పట్టనున్నదని హర్షం వ్యక్తం



చేశారు. నియోజకవర్గం లోని అన్ని దళితవాడలకు రూ.40.98 కోట్ల విడుదల చేశారని దానికి నియోజకవర్గం తరఫున అభివృద్ధి ప్రదాత విక్రమార్కకు బండారు నరసింహారావు,మండల అధ్యక్షులు వేబిరెడ్డి సుధాకర్ రెడ్డి సంయుక్తంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ముందు ముందు ఎర్రుపాలెం మండలం అభివృద్ధిపదం లో దూసుకుపోతుందని వారు పేర్కొన్నారు

# రాష్ట్ర స్థాయ ఖోఖో పోటీలకు ఎంపికైన భీమవరం బాలికలు

అక్షర విజేత ఎర్రుపాలెం:
ఎర్రుపాలెం మండలం భీమవరం జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు శీలం తేజశ్రీ,గండు రాధిక ఈ నెల 23 నుండి 25 తేదీ వరకు పతంగి చౌటుప్పల మండలం యాదాద్రి భువనగిరి జిల్లా నందు జరిగే రాష్ట్రస్థాయి ఖోఖోపోటీలకు ఎంపికైనట్లు



వ్యాయామ ఉపాధ్యాయులు నరాల సాంబశివరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.తమ పాఠశాల విద్యార్థులు మండల, జిల్లా స్థాయిలో విజేతలగా నిలిచి రాష్ట్ర స్థాయిలో ఆడే అందుకు అర్హత సాధించిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు ఉపేంద్ర తదితరులు అభినందనలు తెలిపారు. అదే ఉత్సాహంతో రాష్ట్రస్థాయిలో కూడా సత్తా చాటి విజయోత్సవంతో తిరిగి వస్తారని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# మృతుని కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం..

## - ప్రణవ్ అన్న ఆదేశాలమేరకు.. 50 కిలోల బియ్యం పంపిణి

అక్షర విజేత, కమలాపూర్
కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన మౌటం పున్నం చందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మౌటం కుమారస్వామి మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు మృతుల కుటుంబాలకు నిరుపేద కుటుంబాలకు



సాయం చేస్తూ అండగ నిలబడుతున్నాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు మౌటం రమేష్, కార్యదర్శిమౌటం



నిరంజన్, మాజీ కార్యదర్శి మౌటం శ్రీనివాస్, డైరెక్టర్లు మౌటం కుమారస్వామి, మౌటం లచ్చయ్య, జంగిలి అరుణ్ తదితరులు ఉన్నారు.

# పెండింగ్ కేసులు క్లియర్ చేయాలి

## -పోలీస్ కమిషనర్ సాయి చైతన్య





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అధికారులను ఆదేశించారు. బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులతో నెలవారి సమీక్ష సమావేశం బోధన్ రూరల్ సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న (అండర్ ఇన్వేస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్, నాన్ గేవ్ కేసులలో ఇన్వేస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతీకేసులలో క్వాలిటీ ఇన్వేస్టిగేషన్తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జీషీటు వరకు ప్రతివిషయాన్ని కూలంకుశంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అని అన్నారు. పోక్సో, గ్రేవ్ కేసులలో త్వరితగతిన ఇన్వేస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జీషీటు దాఖాలు చేయాలి అన్నారు. ప్రతీ అధికారికి సి.సి.టి.ఎన్.ఎస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి అన్నారు. ఇన్వేస్టిగేషన్ , స్టేషన్ మేనేజ్మెంటు తెలిసి ఉండాలన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని , కొత్త కేసు లతో పాటు చాలా కాలంగా ఉన్న పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం వలన కేసుల సంఖ్య తగ్గించే విధంగా అన్ని స్థాయిల అధికారులు పనిచేయాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిం చుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్ధవంతమైన సేవలు అందజేస్తూ సత్వరన్యాయం చేసే లా కృషి చేయాలని అన్నారు. గ్రామ పోలీస్ అధికారులు (వి.పి.ఓ) ప్రతీ రోజు గ్రామాన్ని సందర్శించి ప్రజలతో మమేకంమవుతు నేర నియంత్రణకు కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా గ్రామాలలో సి.సి కెమెరాల ప్రాముఖ్యత అవగాహణ కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్ , డయల్ 100 వాటి వినియోగం పై విద్యార్థులకు ప్రజలకు అవగాహణ కల్పించాలని అన్నారు. ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లయితే 1930 కాల్ చేసి లేదా ఎన్.సి.ఆర్.పి %ట్ట్రిజూం://ఴఴఴ.ఎఎవతీఎతీఱఎవ.స్త్రశీజ%. ఇంకా పోర్టల్ యందు ఫిర్యాదు నమోదు చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లుగా గుర్తించి సైన్ బోర్డులను ఏర్పాటు చేయించాలని సూచించారు. హైవే రోడ్డులను కలుపుతుఉండే లింక్ రోడ్లకు స్పీడ్ బ్రేకర్స్ వేయించడం రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధంగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే స్టేట్ హైవే అథారిటి ఇతర సంబంధిత అధికారులతో సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ప్రతీ రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకన్ డ్రైవ్ నిర్వహించి, ఓవర్ స్పీడ్, త్రిబల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుటలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబం ధనల గురించి అవగాహణ కల్పించాలని అన్నారు. విజిబుల్ పోలిసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించ కుండా చర్యలు తీసుకోవాలని దొంగతనాలు జరగకుండా పాతనేరస్థుల కదలికలపై నిఘా ఉంచాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమరవాణ క్రయవిక్రయాల పైన, జూదం, పి.డి.యస్. రైస్ అక్రమ రవాణలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రిపిటెడుగా ఇలాంటి నేరాలకు పాల్పడేవారి పై పీడీ యాక్టు కోసం పంపాలని ఆదేశాలు జరిచేశారు. ఈ సమీక్షా సమావేశంలో బోధన్ ఎ.సి.పి పి.శ్రీనివాస్, బోధన్ ఎస్.హెచ్.ఓ వి.వెంకట్ నారాయణ, సి.ఐ రుద్రూర్ కృష్ణ , ఎస్.ఐ లు మచ్చేందేర్ (బోధన్ రూరల్), రమ (ఎడపల్లి), చంద్ర మోహన్ (రెంజల్), సునీల్ (కోటగిరి), సాయన్న (రుద్రూర్) ఎ.ఎస్.ఐ రామరాజు (వర్ని), సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ రమేష్ (ఇంచార్జి) తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రేతల అరెస్టు

## -వివరాలు వెల్లడించిన నిజామాబాద్ సౌత్ రూరల్ సిఐ సురేష్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లా మోపాల్ పోలీసులు అంతర్ రాష్ట్ర గంజాయి రవాణా చేస్తున్న ముఠాకు చెందిన నలుగురు మహారాష్ట్ర వాసులు, ముగ్గురు స్థానికులను అరెస్టు చేశారు. మోపాల్ మండలంలో తీగ లాగితే మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాలో డొంక కదిలిందని నిజామాబాద్ సౌత్ రూరల్ సిఐ సురేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం సౌత్ రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ ఈ నెల 20న మోపాల్ మండలం కంజర్ గ్రామ శివారులో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయనే సమాచారంతో మోపాల్ ఎస్సై సుష్మిత తన సిబ్బందితో దాడి చేసి అనుమానాస్పదంగా ఉన్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారిని వినాయక్ నగర్ కు చెందిన గ్యాస్ వెల్డర్ అమీర్ ఖాన్, మోపాల్ మండలం నర్సింగ్ పల్లి గ్రామ పంచాయితీ వర్కర్ షేక్ అఫ్రోజ్ ,కంజర్ గ్రామానికి చెందిన బసంత్ శివతేజలను అదుపులోకి తీసుకుని విచారించారు. వారు నాందేడ్ కు ట్రైన్ లలో వెళ్లి అక్కడ గంజాయిని తీసుకువచ్చి స్థానిక మోపాల్ మండలం చుట్టు ప్రక్కల ప్రాంతంలో ఐదు గ్రాముల చొప్పున గంజాయి విక్రయిస్తున్నట్లు అంగీకరించడంతో వారి వద్ద నుంచి 1.2 కిలోల గంజాయి, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు యువకులు ఇచ్చిన సమాచారంతో మోపాల్ ఎస్సై సుస్మిత తన సిబ్బందితో కలిసి నాందేడ్ జిల్లా శివాజినగర్ కు చెందిన జ్యూస్ సెంటర్ నిర్వాహకుడు షేక్ ఇమ్రాన్, బిలాల్ నగర్ కు చెందిన మీర్జా జుబేర్ బేగ్, సరస్వతినగర్ కు చెందిన ఆటో డ్రైవర్ అముల్ కౌర్, మరో ఆటో డ్రైవర్ షేక్ షేర్ ఖాన్ లను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి నిజామాబాద్ కు చెందిన యువకులు కిలో రూ.10 వేల చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు గుర్తించారు. వారి వద్ద నుంచి 900 గ్రాముల గంజాయిని, 4 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం ఏడుగురిని కోర్టులో హాజరుపరుస్తామని సిఐ తెలిపారు. నిషేదిత గంజాయి, డ్రగ్స్ ను అమ్మవద్దని, కొనవద్దని సిఐ కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మోపాల్ ఎస్సై సుష్మిత సిబ్బంది ఉన్నారు.

# గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి

## -కురుమ సంఘ కళ్యాణ మండపానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి





అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం మోపాల్ మండలంలోని కాస్ బాగ్ తాండలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం 20 లక్షల నిధులతో కూడిన గ్రామపంచాయతీ భవనానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. భూపతిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఇచ్చిన మాట ప్రకారం కాస్ బాగ్ తాండ కు గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించుటకు నిధులు కేటాయించాలని అన్నారు. ఆరు నెలల లోపే భవనాన్ని నిర్మించి ప్రారంభోత్సవానికి తయారు చేయాలని అధికారులను సూచించారు. అలాగే మోపాల్ మండల కేంద్రంలో కురుమ సంఘ కళ్యాణ మండపం కోసం భూమి పూజ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కురుమ కులస్తులకు కళ్యాణ మండపానికి తన వంతు నిధులు కేటాయిస్తానని ఎమ్మెల్యే అన్నారు. త్వరగా భవన నిర్మాణం చేపట్టాలని తన సొంత ఎమ్మెల్యే నిధుల నుండి నిధులు కేటాయిస్తాని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కురుమ సంఘ ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క సంఘ సభ్యుడు కలిసి ఉండాలని??కళ్యాణ మండప నిర్మాణంలో ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని అన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని వాటిని కోరారు. అలాగే సారంగాపూర్ ఫ్యాక్టరీని బెల్లం ఫ్యాక్టరీగా మార్చడానికి ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తానని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి కట్టుబడి ఉందని??కేంద్ర ప్రభుత్వం దీన్ని అదుకుంటుందని ఎద్దేవా చేశారు. బిజెపి టీఆర్ఎస్ కలిపి పనిచేస్తున్నాయని, టిఆర్ఎస్ పార్టీ ఫామ్ హౌస్ కే పరిమితమైందని ఎద్దేవా చేశారు. ఎన్నికల రాగానే కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి, అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నూడా చైర్మెన్ కేశవ వేణు, ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, కురుమ సంఘ అధ్యక్ష,కార్యదర్శులు సొసైటీ చైర్మన్ మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిరెడ్డి, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జనవిజ్ఞాన వేదిక లో విద్యార్థి యొక్క నైపుణ్యాన్ని వెలికితీత.



అక్షర విజేత,చిన్నంబావి.

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చిన్నంబావి మండలో చెకుముకి సైన్స్ సంబరాలు 2025లో భాగంగా చెకుముకి సైన్స్ పరీక్షను మండల స్థాయిలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు సిహెచ్ వెంకటేష్ మరియు చెకుముఖి కన్వీనర్ అలెక్షు మరియు లింగాస్వామి , విద్యార్థులతో మాట్లాడుతూ సమాజంలో విస్తృతంగా సైన్స్ ప్రచారం చేయడం శాస్త్ర దృక్పథం పెంపొందించడం ప్రతి విద్యార్థిలో సైన్సును మరియు సృజనాత్మకత నైపుణ్యాలను అభివృద్ధి చేస్తూ మరియు సైన్స్ ప్రయోగాల పట్ల ఆసక్తిని పెంచుతూ సమాజంలో మూఢనమ్మకలను మూడా విశ్వాసాలను నిర్మూలించడానికి కృషి చేస్తూ నిరంతర కృషికి జన విజ్ఞాన వేదిక సంస్థకు కేంద్ర ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం శాస్త్ర ప్రచారంలో జాతీయ పురస్కారాన్ని అందించింది అదేవిధంగా గత 36 సంవత్సరాల నుండి ఉపాధ్యాయులు అందించిన సహకారంతో జనవిజ్ఞాన వేదిక సంబరాలను విజయవంతంగా నిర్వహించడం జరిగింది అలాగే విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి సైన్స్ లో ప్రావీణ్యతను పెంపొందించడానికి సైన్స్ అధ్యయనాన్ని ప్రోత్సహించడానికి శాస్త్రవేత్తలుగా ఎదగడానికి తోడ్పడే విధంగా రూపొందించిన సైన్స్ సంబరాలు అదే విధంగా తెలంగాణ ప్రభుత్వం సమగ్ర శిక్ష విభాగం కూడా చేయూతనిచ్చింది చెకుముకి సంబరాలలో పాల్గొనుటకు 8,9,10, వ తరగతి విద్యార్థులు అర్హులు ఈ సైన్సు సంబరాలు మొదటగా పాఠశాల స్థాయి, మండల స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి సంబరాలుగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల స్థాయిలో మొదటి బహుమతి రెండవ బహుమతులు ఇవ్వడం జరుగుతుంది. విద్యార్థుల నైపుణ్యాల అభివృద్ధికి మరియు ఇలా ప్రతి సంవత్సరం జన విజ్ఞాన వేదిక కార్యక్రమాలకు సహకరిస్తున్నటువంటి చిన్నంబావి మండలానికి సంబంధించిన ప్రతి ప్రభుత్వ పాఠశాల మరియు ప్రైవేటు పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులకి ,సైన్స్ టీచర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతం చేశారని జె జె వి మండల అధ్యక్షుడు సిహెచ్ వెంకటేష్ తమ జెవివి మండల కమిటీ సభ్యులు తెలియజేశారు

## ఆయిల్ పామ్ పంటలపై రైతులు దృష్టి సారించాలి

అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:

పెద్ద శంకరంపేట్ మండలంలో దీర్ఘ కాలిక ఆదాయంపై ఆలోచన చేయాలి మండలంలో ఇప్పటికి 50 ఎకరాలలో సాగు చేయడానికి మొగ్గు చూపారు.. వీరికి త్వరలోనే మొక్కలు సరఫరా చేసి నాటడం జరుగుతుంది అలాగే మరో 50 ఎకరాలు పరిశీలన లో ఉన్నాయి. ఈ రోజు శంకరంపేట్ లోని వెంకటాపూర్ గ్రామంలోని శివ కుమార్ మరియు సంతోష్ కుమార్ ల 20 ఎకరాల భూమి లివ్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ జాన్సన్ మరియు ఏ ఇ వో లు అఖిల్, వినీత్ లతో కలిసి మండల వ్యవసాయ అధికారి నాగం క్రిష్ణ పరిశీలించి త్వరలోనే డ్రిప్ కొరకు సర్వే చేపించడం జరుగుతుంది..





# గ్రామాలలో ప్రభుత్వ వైద్యుల కంటే

# ఆర్ఎంపీల పెత్తనం..!

## -హద్దు మీరుతున్న ఆర్ఎంపీల వైద్యం..!!

## -వనపర్తి జిల్లా ఉమ్మడి గోపాల్పేట్‌లో టాప్

## శంకర్ దాదాలుగా మారి..?



అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లి:
వనపర్తి జిల్లాలోని పలు గ్రామాలతో పాటు ఉమ్మడి గోపాల్పేట్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఇప్పుడు ఇదే పరిస్థితి పల్లెల్లో ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ముందుగా గుర్తొచ్చేది ఆర్ఎంపీ డాక్టర్లే. దేవుళ్లను ఎంతగా నమ్ముతారో అంతకన్నా ఎక్కువగా గ్రామాల్లో ఆర్ఎంపీలను నమ్ముతారు. కుటుంబంలో ఎవరికీ ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ఆర్ఎంపిల దగ్గరకు పరుగెత్తుకుని వెళ్తారు. అయితే ఆ గుడ్డి నమ్మకమే ఆర్ఎంపీ డాక్టర్లకు కాసుల వర్షం కురిపిస్తుండగా కొన్నిసార్లు రోగుల ప్రాణాల మీదకు తెచ్చిపెడుతుంది. పల్లెల్లో ఆర్ఎంపిల క్లినిక్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తుండగా ఓ తెలుగు సినిమాలో చూసినట్లు అర్హత లేని శంకర్ దాదా ఎంబీబీఎస్ డాక్టర్లు ఇంజక్షన్ల దగ్గర నుండి మొదలుకొని సున్తి వంటి చిన్నపాటి ఆపరేషన్లు వరకు ఎంచక్కా చేసేస్తున్నారు. మరికొందరు అదే క్లినిక్ కు అనుబంధంగా మెడికల్ షాప్స్, పాథాలజి లాబ్స్ నిర్వహిస్తూ రోగ నిర్ధారణ పరీక్షలు చేసేస్తున్నారు.

### విచ్చలవిడిగా యాంటీబయోటిక్స్ వినియోగం

కొందరు ఆర్ఎంపీ డాక్టర్లు యాంటీబయోటిక్స్‌తో పాటు స్టెరాయిడ్స్ వంటి వాటిని రోగులకు ఇస్తున్నారు అనేది బహిరంగ రహస్యమే. స్పెషలైజేషన్ చేసి అన్ని అర్హతలు ఉన్న డాక్టర్లు మాత్రమే రాయాల్సిన మందులను గ్రామాల్లో ఆర్ఎంపీలు రెఫర్ చేయడం ఆందోళన కలిగిస్తుంది. అంతటితో ఆగని కొందరు ఆర్ఎంపీలు అర్హత లేకున్న ప్రిస్క్రిప్షన్ రాయడంతో పాటు ప్రథమ చికిత్సకు వచ్చే రోగులకు ఇంజక్షన్లను ఇస్తున్నారు. ఆర్ఎంపీ ల దగ్గరికి వచ్చిన వారి ఆరోగ్య స్థితిపై పూర్తి అవగాహన లేకుండా ఇస్తున్న మందులు భవిష్యత్తులో అనేక దుష్పరిణామాలకు కారణం అవుతాయని పలువురు హెచ్చరిస్తున్నారు. కేవలం ప్రథమ చికిత్స మాత్రమే అందించాల్సిన ఆర్ఎంపి లు పరిధికి మించి వైద్యం చేయడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.



### -ప్రైవేట్ హాస్పిటల్స్‌తో కమిషన్ దందాలు

వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంగా ఉన్న కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులతో పాటుగా ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్స్, పాథాలజీ ల్యాబ్స్‌తో కుమ్మక్కు అయిన ఆర్ఎంపీలు కమిషన్ దందాలకు తెర లేపారు. ప్రథమ చికిత్సకై వచ్చిన వారికి లేని రోగాలను అంటగట్టి ప్రైవేట్ ఆస్పత్రుల పాలు చేస్తున్నారు. రోగం చిన్నదే అయినా ఆ భయాన్ని పెద్దగా చూపి వేల నుండి లక్షల్లో గుంజుతున్నారు. ఒక్కో పేషంట్‌ను రెఫర్ చేస్తే రోగాన్ని బట్టి 40% నుండి 60 %శాతం వరకు కమిషన్ ఆర్ఎంపీలకు ఇస్తూ మరికొందరు పేషెంట్లను తీసుకువచ్చే విధంగా యాజమాన్యాలు ప్రోత్సహిస్తున్నాయి.

### కఠిన చర్యలు అవసరం

ప్రథమ చికిత్స ముసుగులో అర్హతకు మించిన వైద్యం చేస్తూ యాంటీబయాటిక్స్ స్థిరాయిడ్స్ వంటి వాటిని వాడుతున్న ఆర్ఎంపీల పట్ల కఠినంగా వ్యవహరించాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఏదైనా అనర్థం జరిగినప్పుడే మాత్రమే మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్లు రైడ్స్ చేస్తున్నారని మిగిలిన సందర్భాలలో కనీసం పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇకనైనా ఆఫీసర్లు ఇలాంటి శంకర్ దాదా ఎంబీబీఎస్‌లపై ఉక్కుపాదం మోపాలని పలువురు కోరుతున్నారు

## చెముడులంకలో వైభవంగా అయ్యప్ప పడిపూజ



ఆలమూరు,
: ఆలమూరు మండలం చెముడులంక శ్రీకృష్ణదేవరాయ కళ్యాణ మండపం వద్ద అయ్యప్ప స్వామి పడిపూజ వైభవంగా జరిగింది. ఆ గ్రామానికి చెందిన కూసు శ్రీనివాస్ గురుస్వామి పీఠం స్వాములు అంతా కలిసి ఈ పడిపూజను నిర్వహించారు. తొమ్మిది అయ్యప్ప విగ్రహాలను తీసుకొచ్చి పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు చేశారు. చొప్పెల్ల శివాలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ శర్మ ఆధ్వర్యంలో పూజాది అభిషేక కార్యక్రమాలు చేపట్టారు. లంక గ్రామాల్లో మాల ధరించిన అయ్యప్ప స్వామి భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బడుగువానిలంక గ్రామానికి చెందిన కొమ్ముల శివ స్వామి భక్తి గీతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ పేఠాలకు చెందిన గురుస్వాములు గారపాటి శివన్నారాయణ స్వామి, పడాల వెంకటేశ్వరరావు స్వామి, బోణం లక్ష్మణ స్వామి, తమ్మన శ్రీనివాస్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ

అక్షర విజేత: చిగురుమామిడి :
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి పాల్గొని అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి కుతుబుద్దీన్,కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పచిమట్ల జగన్, ఏ.ఈ నిరంజన్ రెడ్డి,పచ్చిమట్ల లక్ష్మీ,పంచాయతీ కార్యదర్శి అరుణ్, బిల్ కలెక్టర్,కమ్రుద్దిన్, బొంగోని శ్రీనివాస్, పచ్చిమట్ల మధుసూదన్,రాములు, రసూల్,రాజు,ముంజ వెంకట్, బోయిని చంద్రయ్య,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.- రేవూరి ప్రకాశ్ రెడ్డి

అక్షర విజేత పరకాల ప్రతినిధి శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల మరియు నడికూడా మండలాలకు చెందిన 55 మంది లబ్ధిదారులకు 55 లక్షల 64వేల 80రూ విలువగల కళ్యాణ లక్ష్మి %డ% షాది ముబారక్ చెక్కులు మరియు 27 మంది లబ్ధిదారులకు 6 లక్షల 78500రూ విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిలుస్తుంది అని,కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి వరంగా మారిందన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. కళ్యాణ లక్ష్మి %డ% షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వా నిర్లక్ష్యం వైఖరి వల్ల కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆలస్యం అయ్యాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సకాలంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందేలా కృషి చేస్తామని తెలిపారు. పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు,ఏకకాలంలో రైతు రుణమాఫీ, పేద ప్రజలకు ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా, సన్న వడ్లకు రూ 500 బోనస్, ఇందిరమ్మ ఇల్లు, ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అంచలంచలుగా అమలు చేస్తున్నామని తెలిపారు.

# ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఇంగ్లీష్ టీచర్ లేడు



- మోత్కూరు శ్రీ చ్కైతన్య స్కూల్‌లో 3 నెలలుగా ఇంగ్లీష్ టీచర్ పోస్టు ఖాళీ
- ఫిజిక్స్ టీచర్ లేక తెలుగు టీచర్‌తో చెప్పిస్తున్న వైనం
- వివరణ ఇచ్చేందుకు ముఖం చాటేస్తున్న ప్రిన్సిపాల్, ఏజీఎం

?

అక్షర విజేత యాదాద్రి భువనగిరి ప్రతినిధి :-

లమోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ చ్కైతన్య ఇంగ్లీష్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మూడు నెలలుగా ఇంగ్లీష్ సబ్జెక్టు చెప్పే టీచర్ లేడు. పేరుకు ఇంగ్లీష్ మీడియం స్కూల్ అయినా మూడు నెలలుగా ఇంగ్లీష్ టీచర్‌ను పెట్టకుండా విద్యార్థులకు ఆ సబ్జెక్టు పాఠాలు బోధించడం లేదు. ఏదో గ్రామర్ చెబుతూ.. మరో మూడు నెలల్కైతే విద్యా సంవత్సరం ముగుస్తుందంటూ కాలం వెల్లదీస్తున్నారు. ఇంగ్లీష్ టీచర్ పోస్టును మూడు నెలలుగా ఖాళీగా పెట్టిన యాజమాన్యం.. ఫిజిక్స్ టీచర్ కూడా లేకపోవడంతో ఆ సబ్జెక్టును తెలుగు టీచర్‌తో చెప్పిస్తున్నారు. ఇంగ్లీష్, ఫిజిక్స్ టీచర్లు లేక పాఠాలు చెప్పకున్నా తల్లిదండ్రులకు తెలియకుండా కొన్ని రోజులు కప్పిపుచ్చినా ఇటీవల తల్లిదండ్రులకు తెలిసి ప్రిన్సిపాల్, యాజమాన్యంతో గొడవ పెట్టుకున్నారు. గట్టిగా నిలదీసిన వారి పట్ల కఠినంగా మాట్లాడుతూ ఏం చేసుకుంటారో చెసుకోండని బెదిరింపులకు సైతం దిగుతున్నట్టు పలువురు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. గత సంవత్సరం మోత్కూరులో నూతనంగా ఈ స్కూల్ ప్రారంభించగా మొదటి నుంచి ఆ స్కూల్ చుట్టూ అన్నీ వివాదాలే ఉన్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా స్కూల్‌ను ఏడాది పాటు నడిపారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం మొదట్లోనే ఆ స్కూల్‌కు విద్యాశాఖ అధికారులు 8వ తరగతి వరకు అనుమతులిచ్చినట్టు చెబుతున్నారు. స్కూల్‌లో విద్యార్థుల సంఖ్య పెంచుకోవడానికి 30, 40శాతం ఫీజులో రాయితీలంటూ తల్లిదండ్రులను నమ్మించిన యాజమాన్యం ఆ తర్వాత అధిక ఫీజులు వసూలు చేయడం, పుస్తకాల పేరుతో అదనపు చార్జీలు వసూలు చేయడంతో తల్లిదండ్రులు యాజమాన్యం, ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా అక్రమంగా పుస్తకాలు అమ్ముతున్నారని విద్యార్థి సంఘాల ఫిర్యాదులతో విద్యాశాఖ, మున్సిపల్ అధికా రులు స్కూల్‌ను తనిఖీ చేసి నోటీసులు సైతం ఇచ్చారు. స్కూల్‌లో అధిక ఫీజులు, యాజమాన్యం తీరు నచ్చక పలువురు తల్లిదండ్రులు తమ విద్యార్థులకు టీసీ, స్టడీ సర్టిఫికెట్ ఇవ్వాలని డిమాండ్ చేయగా అప్పటికే ఆ స్కూల్‌కు ప్రభుత్వం నుంచి అనుమతులు లేకపోవడంతో సర్టిఫికెట్లు ఇవ్వడానికి నిరాకరించారని పలువురు విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. ప్రస్తుతం పైతరగతులు నిర్వహించడానికి ఎలాంటి అనుమతులు లేకున్నా 9వ తరగతి కూడా నడుపుతున్నారు. స్కూల్‌లో పనిచేసే పలువురు టీచర్లను ఇతర బ్రాంచీల్లో విద్యార్థులను చేర్పించడానికి ప్రచారం కోసం తిప్పగా ఆ పనిభారం, వేధింపులు తట్టుకోలేక మానేసి వెళ్లిపోయారు. అలా వెళ్లిన ఒకరిద్దరు టీచర్లకు వారి స్టడీ సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నట్టు తెలిసింది.

**ఫస్ట్ క్లాస్ స్టూడెంట్లే టార్గెట్**

అసలు శ్రీ చ్కైతన్య స్కూల్ అని నమ్మించడానికి నానా తంటాలు పడుతున్న యజామన్యం తల్లిదండ్రులకు సక్సెస్ రేటు చూపించడానికి కన్నింగ్ వేషాలు వేస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి. మోత్కూరు, అడ్డగూడూరు, గుండాల, ఆత్మకూరు(ఎం) మండలాల్లోని ప్రభుత్వ, ఇతర ప్రైవేట్ స్కూళు తరగతులవారీగా తమ విద్యార్థులతో ఏర్పాటు చేసుకున్న వాట్సాప్ గ్రూపుల నుంచి బాగా చదివే, ఫస్ట్ క్లాస్ వచ్చే విద్యార్థుల సమాచారం తెలుసుకుని వారిని తమ స్కూల్‌లో చేర్పించాలని తల్లిదండ్రుల చుట్టూ తిరిగారని చెబుతున్నారు. అలా పలువురు విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులకు ఫీజులో 50శాతంకు రాయితీ, ఉచిత పుస్తకాలు, ఐఐటీ తరహా కోచింగ్ అంటూ వారిని మభ్యపెట్టినట్టు తెలిసింది. అలా పలువురు విద్యార్థులను టార్గెట్ చేసిన క్రమంలో మోత్కూరు ఉన్నత పాఠశాల విద్యార్థులను కూడా శ్రీ చ్కైతన్య స్కూల్ నిర్వాహకులు, యాజమాన్యం లాగేందుకు ప్రయత్నించగా ఆ స్కూల్ హెచ్ఎం, ఎంఈవో అయిన గోపాల్ రెడ్డి వారికి వార్నింగ్ ఇచ్చినట్టు తెలిసింది. అలా ఆ స్కూల్ ట్రాప్‌లో పడిన పలువురు విద్యార్థుల తల్లిదండ్రులకు తమ యాజమాన్యం రాయితీలేవీ ఇవ్వడం లేదంటూ అధిక ఫీజులు చెప్పడంతో ఏడాది కాలంలోనే తత్వం బోధపడటంతో ఖంగుతిన్నట్టు తెలిసింది. ఫ్యాకల్టీ మొత్తం బయటి నుంచి వస్తారని నమ్మించిన యాజమాన్యం తీరా లోకల్ సరుకునే దించేసి మమ అనిపిస్తుందని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

**వివరణ ఇచ్చేందుకు ముఖం చాటేస్తున్న ప్రిన్సిపాల్, ఏజీఎం**

శ్రీ చ్కైతన్య స్కూల్‌లో మూడు నెలలుగా ఇంగ్లీష్, ఫిజిక్స్ టీచర్లు లేని విషయంపై, ఇతర అంశాలపై స్కూల్ ప్రిన్సిపాల్ సదానందం, ఏజీఎం రహమాన్ వీరాను ఫోన్‌లో వివరణ కోరేందుకు ప్రయత్నించగా స్పందించలేదు. నేరుగా స్కూల్‌కు వెళ్లి అడగ్గా వివరణ ఇవ్వడానికి నిరాకరించి ముఖం చాటేశారు.




# అనుమతులు ఉన్నాయి సరే ప్రజల ప్రాణాలకు గ్యారెంటీ ఏది

- ట్రాఫిక్ నిబంధనలు లేవు, హెచ్చరికల బోర్డులు ఏవీ-బైక్ మీదకి దూసుకు వస్తున్న టిప్పర్
- రాతపూర్వకంగా రాసి ఇస్తేనే చర్యలంటున్న అధికారులు
- డ్రంక్ అండ్ డ్రైవ్ ఫైన్ మండలంలో ఎవరు రాసి ఇచ్చారు అంటున్న మండల ప్రజలు






అక్షర విజేత గజ్వేల్ :

అనుమతులు ఉన్నాయి సరే మా ప్రాణాలకు విలువ లేదా అంటూ మర్కుక్ మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక వైపు రైతులు పండించిన వరి ధాన్యం మరో వైపు గంటల తరబడి నిరంతరాయంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్లు. యాజమాన్యాన్ని హెచ్చరించే వారు కరువు అయ్యారు అంటూ మార్కుక్ మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మర్కుక్ మండలం వరుదరాజ్ పూర్ గ్రామ శివారులోని ఓ రైతు అనుమతులతో తన పొలాన్ని చదును చేసుకుంటున్నాడు. కాగా పగలు రాత్రి తేడా లేకుండా ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తూ మట్టిని మండలాన్ని దాటిస్తున్నారు. సంబంధిత అధికారులను సంప్రదించిన రాతపూర్వకంగా రాసి ఇస్తేనే చర్యలు తీసుకుంటామంటూ వెల్లడి ఎవరిని సంప్రదించాలో తెలియని పరిస్థితులలో మండల ప్రజలు ఉన్నారు. దాదాపు మూడు మండలాలను దాటి వెళుతున్న చర్యలు లేని పరిస్థితి మండలంలో కొనసాగుతుందని వెల్లడించిన మండల ప్రజలు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవలసినదిగా అనుమతి ఉన్నంత మాత్రాన ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా మట్టి రవాణా చేయవలసినదిగా మండల ప్రజలు కోరుకుంటున్నారు.



# గ్రామస్తులు ఆశీర్వదిస్తే తప్పకుండా సర్పంచి అభ్యర్థి గా పోటీ చేస్తా!

**సీనియర్ నాయకులు చిట్టి బోయిన మహేందర్ యాదవ్!!**

అక్షర విజేత ,శివంపేట.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలకతీతంగా గుండ్లపల్లి గ్రామపంచాయతీ ప్రజల ఆశీర్వాదంతో తప్పకుండా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తానని మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు చిట్టబోయిన మహేందర్ యాదవ్, శుక్రవారం నాడు శివ్వంపేటలో విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. ప్రతి నిత్యం ప్రజలతో కలిసి ఉంటూ సేవలందిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. గ్రామస్తుల సహకారం తనకు తప్పకుండా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని పార్టీల నాయకుల సహకారం కూడా తనకు ఉందని వారి అండదండలతోనే సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధిస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గుండ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఎటువంటి కార్యక్రమం నిర్వహించిన తన వంతు సహకారం అందిస్తానని మహేందర్ యాదవ్, అన్నారు. చాలా సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తున్నానని ఆయన అంటున్నారు. గుండ్లపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నా నని మహేందర్ యాదవ్, అంటున్నారు.

# అనుష్కలా అన్ని పాత్రలు చేయగలగాలి

### -అరుంధతి పాత్ర చాలా ఇష్టం అన్న భాగ్యశ్రీ



అరుంధతీ'లో అనుష్క చేసిన తరహా పాత్రలంటే ఇష్టం అని నటి భాగ్యశ్రీ భోర్సే అన్నారు. రామ్ పోతినేని హీరోగా నటించిన 'ఆంధ్రా కింగ్ తాలుకా' చిత్రంలో ఆమె కథానాయికగా నటించారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలోమహేష్ బాబు.పి దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 27న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే విలేకర్లతో మాట్లాడారు. నాకోసం ఎలాంటి కథలు రాసిపెట్టి ఉన్నాయో నాకు తెలియదు. వచ్చిన ప్రతి క్యారెక్టర్‌కి వందశాతం న్యాయం చేసేలా పని చేస్తా. వెర్సటైల్ యాక్ట్రెస్‌గా పేరు తెచ్చుకోవాలని కోరిక. ' అలాంటి పాత్రలు నాకూ వస్తాయని ఆశిస్తున్నా' అని భాగ్యశ్రీ భోర్సే అన్నారు. సినిమాలో మహాలక్ష్మి క్యారెక్టర్‌లో కనిపిస్తాను. కాలేజ్ గోయింగ్ గర్ల్. సాగర్‌తో ప్రేమలో ఉంటుంది. అంతకుమించి ఇప్పుడు ఎక్కువ క్యారెక్టర్ గురించి రివీల్ చేయకూడదు. కథకు ఈ పాత్ర చాలా ఇంపార్టెంట్.. అదేంటి అనేది తెరపైనే చూడాలి. నా పాత్రను ఆడియన్స్ తప్పకుండా గుర్తుపెట్టుకుంటారు. ఇందులో ప్రేమ కథ చాలా స్వచ్ఛంగా ఉంటుంది. లవ్ స్టోరీ, డైలాగ్స్ చాలా బ్యూటిఫుల్‌గా ఉంటాయి. రామ్‌తో పనిచేయడం అమేజింగ్ ఎక్స్‌పీరియన్స్. అతని ఎనర్జీకి మ్యాచ్ చేశానని అనుకుంటున్నాను. సినిమా ఓ ఇంపార్టెంట్ సీన్‌ను దర్శకుడు వివరించారు. ఆ సన్నివేశాన్ని నేను ఎలా అనుకుంటున్నానో చేసి చూపిస్తానని దర్శకుడిని రిక్వెస్ట్ చేశా. నేను చేసింది అందరికీ నచ్చింది. అంత క్రియేటివ్ స్పేస్ ఇవ్వడం ఆనందం కలిగించింది. నిర్మాత సంస్థ కూడా అంతే స్పేస్ ఇచ్చింది. కాంప్రమైజ్ కాకుండా సినిమా తీశారు. ఈ సినిమాలో తులసీ, రావు రమేశ్, మురళి శర్మ వంటి అద్భుతమైన ఆర్టిస్ట్‌లతో పని చేశా. వారి నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ఉపేంద్రగారితో నాకు ఒక్క సీనే ఉంది. ఆయన వెరీ హంబుల్, డౌట్ టు ఎర్త్ యాక్టర్. ఆయనతో వర్క్ చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది.అభిమానం అనేది డివైన్ ఎమోషన్. నేను నార్త్ నుంచి సౌత్ కొచ్చినప్పుడు ఇక్కడ ప్రేక్షకులు చూపించిన అభిమానానికి ఒక స్టార్‌ని ఇంతగా అభిమానిస్తారా అన్నది ప్రత్యక్షంగా చూశా. చాలా గొప్ప ఎమోషన్ అది. ఎలాంటి రిలేషన్ లేకుండా పరిచయం లేకుండా ఒక వ్యక్తిని అంతలా ఎలా అభిమానిస్తారని ఆశ్చర్యపోయా. మహేశ్ ఈ కథ చెప్పిన తర్వాత అభిమానం అన్నదానికి ఆన్సర్ దొరికింది. రెండు సినిమాలకే మంచి పేరు, ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగింది అంటుంటే చాలా ఆనందంగా ఉంది. ఆర్టిస్ట్‌కు మాత్రమే ఆ అదృష్టం ఉంటుంది. అందరూ తమ అమ్మాయిగా అభిమానాన్ని చూపించారు. ఆ అభిమానం మరింత పొందాలని కోరుకుంటున్నట్లు భాగ్యశ్రీ వెల్లడించింది.

# రిలీజ్‌కు ముందే బాలయ్య మేనియా..

### రికార్డు ధరకు 'అఖండ-2' రైట్స్




నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న 'అఖండ-2' చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ అంచనాలకు తగ్గట్టే సినిమా విడుదల కాకముందే రికార్డు స్థాయిలో ప్రీ-రిలీజ్ బిజినెస్ చేస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన ఏరియాల థియేట్రికల్ హక్కులు భారీ మొత్తానికి అమ్ముడయ్యాయి.తాజా సమాచారం ప్రకారం, ఉత్తరాంధ్ర హక్కులను గాయత్రీ దేవి ఫిల్మ్స్ అధినేత సతీశ్ రూ. 13.50 కోట్లకు దక్కించుకున్నారు. గుంటూరు హక్కులను రూ. 9.50 కోట్లకు రాధాకృష్ణ ఎంటర్టైన్మెంట్స్, తూర్పు గోదావరి రైట్స్‌ను రూ. 8.25 కోట్లకు విజయలక్ష్మి సినిమాస్ సొంతం చేసుకున్నాయి. అలాగే, కృష్ణా జిల్లా రూ. 7 కోట్లు, పశ్చిమ గోదావరి రూ. 6.5 కోట్లు, నెల్లూరు రూ. 4.4 కోట్లు పలికినట్లు తెలుస్తోంది.ఇక, సీడెడ్ ఏరియా హక్కులను ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ శోభన్ ఏకంగా రూ. 24 కోట్లకు కొనుగోలు చేశారు. మరోవైపు, నైజాం ఏరియా రైట్స్ కోసం నిర్మాతలు రూ. 30 కోట్లు కోట్ చేస్తున్నారని, ఈ హక్కులు ప్రముఖ నిర్మాత దిల్ రాజు చేతికి వెళ్లే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మించిన ఈ చిత్రంలో సంయుక్త మీనన్, ప్రగ్యా జైస్వాల్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లిమ్స్ అద్భుతమైన స్పందన తెచ్చుకుంది. షూటింగ్, డబ్బింగ్ పనులు పూర్తి చేసుకున్న ఈ సినిమాను డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

# వేశ్య పాత్రను ఒప్పుకోవడానికి కారణం ఇదే:

### - బిందు మాధవి

-'దండోరా' చిత్రంలో వేశ్య పాత్రలో బిందు మాధవి
-ఇది కథను మలుపు తిప్పే కీలక పాత్ర అని వ్యాఖ్య
-మొదట వద్దనుకున్నా, కథ విన్నాక నిర్ణయం మార్చుకున్నానని వెల్లడి



'అవకాయ బిర్యానీ' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమై, ఆ తర్వాత బిగ్‌బాస్ విన్నర్‌గా నిలిచి మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి బిందు మాధవి, తన తదుపరి చిత్రంలో ఓ సవాలుతో కూడిన పాత్రలో కనిపించనున్నారు. ఆమె నటిస్తున్న 'దండోరా' సినిమాలో వేశ్య పాత్రను పోషిస్తున్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ఈ పాత్రను అంగీకరించడానికి గల కారణాలను వెల్లడించారు.మురళీకాంత్ దర్శకత్వంలో, లైక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవీంద్ర బెనర్జీ ముప్పనేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంతో, పాత ఆచారాలు, హాస్యం, భావోద్వేగాల కలబోతగా 'దండోరా' తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవి కృష్ణ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

ఈ పాత్ర గురించి బిందు మాధవి మాట్లాడుతూ.. "దర్శకుడు కథ చెప్పడానికి వచ్చినప్పుడు, సినిమా అప్పటికే సగం పూర్తయిందని చెప్పారు. దాంతో నా పాత్ర చిన్నదేమో అని మొదట వద్దనుకున్నాను. కానీ కథ విన్న తర్వాత నా ఆలోచన పూర్తిగా మారిపోయింది. నా పాత్ర ఎంట్రీతోనే సినిమా మొత్తం మలుపు తిరుగుతుందని అర్థమైంది. కథలో అంతటి ప్రాధాన్యం ఉన్న పాత్ర కావడంతో వెంటనే అంగీకరించాను. ఆ క్షణంలోనే ఈ పాత్ర నాదే అని ఫిక్స్ అయ్యాను" అని వివరించారు. సాధారణంగా ఇలాంటి పాత్రలు చేయడానికి చాలా ధైర్యం కావాలని, అయితే కథలో ఉన్న బలం వల్లే తాను ఈ నిర్ణయం తీసుకున్నానని బిందు మాధవి స్పష్టం చేశారు.

# అలాంటి వాళ్లను చూస్తే నాకు జాలి కలిగేది:



సోషల్ మీడియాలో వచ్చే విమర్శలను అస్సలు పట్టించుకోవద్దని భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జా భారత మహిళల జట్టు యువ వికెట్ కీపర్ రిచా ఘోష్‌కు సూచించింది. దాని ప్రభావం మన మీద పడకుండా చూసుకోవాలని, అనవసర ప్రాధాన్యం ఇవ్వకూడదని హితవు పలికింది. బెంగళూరు టెక్ సమ్మిట్ 2025లో పాల్గొన్న ఆమె, తన క్రీడా జీవితంలోని అనుభవాలను పంచుకుంది.ఈ సందర్భంగా సానియా మాట్లాడుతూ.. "రిచా ఘోష్ యువ క్రీడాకారిణి. ఈ తరం సోషల్ మీడియాను, ఎలక్ట్రానిక్ మీడియాను చూస్తోంది. మా రోజుల్లో కేవలం వార్తాపత్రికలే ఉండేవి. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. ఎలక్ట్రానిక్ మీడియా వచ్చాక క్రీడాకారుల వ్యక్తిగత జీవితాలపై దృష్టి పెరిగింది. ముందురోజు డిన్నర్‌కు వెళ్లడం వల్లే మ్యాచ్ ఓడిపోయారంటూ కథనాలు రాసేవారు. ఇలాంటివి చూస్తే నాకు నవ్వొచ్చేది" అని పేర్కొంది.టెన్నిస్ రాకెట్ ఎప్పుడూ చేత్తో పట్టుకోని వారు కూడా తన ఆట గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా అనిపించేదని సానియా గుర్తుచేసుకుంది. "అలాంటి వాళ్లను చూస్తే నాకు జాలి కలిగేది. జీవితంలో సంతోషంగా లేనివారే, దేశానికి ప్రాతినిధ్యం వహించే వారిపై బురద చల్లే ప్రయత్నం చేస్తారు. వచ్చే ప్రశంసలను గానీ, విమర్శలను గానీ మనసులోకి తీసుకోకూడదు. సోషల్ మీడియా మనల్ని నియంత్రించకుండా చూసుకోవాలి" అని సానియా వివరించింది. ఒకప్పుడు మహిళల క్రికెట్‌కు పెద్దగా ఆదరణ ఉండేది కాదని, కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిందని ఆమె పేర్కొంది.

# ప్రభాస్ అభిమానులకు ఇక పండగే

### -23న రాజసాబ్ నుంచి పాట విడుదల

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ది రాజా సాబ్' సినిమాకు సంబంధించిన కీలక అప్‌డేట్ విడుదలైంది. హారర్ చిత్రాల దర్శకుడు మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ మాస్ ఎంటర్‌టైనర్ 'ది రాజా సాబ్' నుంచి మొట్టమొదటి పాట విడుదల తేదీని చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ రెబల్ సాబ్ ను నవంబర్ 23న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తుండగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, జరీనా వాహాబ్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటిస్తుండగా బోమన్ ఇరానీ, సంజయ్ దత్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు.




# నాస్తిక వాదనలు అర్థం లేనివి

### రాజమౌళికి అండగా నిలబడ్డ ఆర్జీవి

దిగ్గజ దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి ఇటీవల తాను దేవుడిపై పెద్దగా నమ్మకం లేదని చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. గ్లోబ్ ట్రాటర్ సినిమా ఈవెంట్‌లో ఆయన చేసిన ఈ కామెంట్స్‌పై పలు హిందూ సంఘాలు, బీజేపీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ వివాదంపై తాజాగా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. రాజమౌళికి మద్దతుగా నిలడడమే కాకుండా విమర్శకులకు గట్టి కౌంటర్ ఇచ్చాడు. రాజమౌళిపై విషం కక్కుతున్న సోకాల్డ్ ధర్మ రక్షకులు తెలుసుకోవాల్సింది ఏంటంటే? భారతదేశంలో నాస్తికుడిగా ఉండటం నేరం కాదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 దేవుడిని విశ్వసించకపోవడాన్ని కూడా రక్షిస్తుంది. అందుకే, మీరు దేవుడిని నమ్ముతున్నామని చెప్పే హక్కు మీకు ఎంత ఉందో, రాజమౌళికి కూడా తనకు దేవుడిపై నమ్మకం లేదని చెప్పే హక్కు అంతే ఉంది. అయితే రాజమౌళి దేవుడిని నమ్మకపోతే తన సినిమాల్లో దేవుడిని ఎందుకు చూపిస్తున్నాడు? అనేది మూర్ఖపు వాదన. ఆ లెక్కన, గ్యాంగ్‌స్టర్ సినిమా తీయాలంటే దర్శకుడు గ్యాంగ్‌స్టర్‌గా మారాలా? హారర్ సినిమా కోసం దెయ్యంగా మారాలా? అని ఆర్జీవీ విమర్శకులను ప్రశ్నించారు. నిజం చెప్పాలంటే? రాజమౌళి దేవుడిని నమ్మకపోయినా చాలా మంది దేవుడిని నమ్మేవారు కూడా తమ జీవితాల్లో చూడనంత విజయం, సంపద నాస్తికుడైన రాజమౌళికి ఇచ్చాడు. దీనిని బట్టి చూస్తే దేవుడు నాస్తికులనే ఎక్కువగా ప్రేమిస్తున్నాడేమో, లేదా దేవుడు అసలు జనాలను పట్టించుకోడేమో? లేదంటే ఎవరు నమ్ముతున్నారని లెక్కలు రాసుకునే నోట్‌ప్యాడ్ పట్టుకొని దేవుడు కూర్చోలేదేమో? అని ఆర్జీవీ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. రాజమౌళితో దేవుడికే సమస్య లేనప్పుడు, ఈ స్వయం ప్రకటిత ధర్మ రక్షకులైనవారు ఎందుకు బీపీ, అల్సర్ తెచ్చుకుంటున్నారు? నిజమైన సమస్య ఆయన నాస్తికత్వం కాదు. దేవుడిని నమ్మకుండానే ఆయన విజయం సాధించడమే అసలు సమస్య. ఎందుకంటే దేవుడిని పిచ్చిగా ప్రార్థించినా విజయం సాధించలేని వారిని ఇది భయపెడుతోంది అని ఆర్జీవీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విశ్వాసులు దేవుడిని రక్షించడం మానేయాలి. అది దేవుడిని అవమానించినట్లే. రాజమౌళి నాస్తికుడైనంత మాత్రాన దేవుడి శక్తి తగ్గదు. నమ్మకం ఆగిపోయిన వెంటనే విశ్వాసం కూలిపోతుందని భావించే వారి ఇన్ సెక్యూరిటీ మాత్రమే పెరుగుతుంది అని ఆర్జీవీ అన్నారు. చివరిగా.. దేవుడు బాగానే ఉన్నాడు. రాజమౌళి బాగానే ఉన్నాడు. వీరిద్దరినీ అర్థం చేసుకోలేని వారు మాత్రమే బాధపడుతున్నారు. రాజమౌళి తదుపరి చిత్రం 'వారణాసి' ద్వారా దేవుడు ఆయన బ్యాంకు బ్యాలెన్స్‌ను మరింత పెంచుతాడు. దేవుడి నమ్మకం పేరుతో అసూయ పడుతున్న వాళ్లు ఏడుస్తూ కూర్చోవడమే. జై హనుమాన్ అంటూ ఆర్జీవీ తన వ్యాఖ్యలను ముగించారు.

